వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 27 జనవరి 2023

జిల్లా ఉత్తమ హెచ్ఎంగా మడితాటి నరసింహారెడ్డి

-జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేత

రాయచోటి, జనవరి26 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా సంబేపల్లి హెచ్ఎం మడితాటి నరసింహారెడ్డి ఎంపికయ్యారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితరుల చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని రంగాలలో సంబేపల్లి హై స్కూల్‌ను తీర్చిదిద్దినందుకు గాను జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

రెపరెపలాడిన ముప్వన్నెల జెండా

రాయచోటి.జనవరి26 ప్రభాతవార్త

74వ బారత గణతంత్ర దినోత్సవం పురష్కరించు కుని గురువారం ఉదయం కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ గిరీషా పిఎస్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీస్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అలాగే కలెక్టర్ సతీమణి శ్రీమతి సే న్హాశ్రీ జాతీయ జెండాకుఏ వందనం చేశారు. అదే విధంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్‌వో సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది జాతీయ జెండాకు వందనం చేశారు.

అన్ని రంగాల్లో జిల్లా సర్వతోముఖాభివృద్ధి

- రైతు సంక్షేమానికి పెద్దపీట - వైఎస్ఆర్ భరోసా, సున్నా వడ్డీ పథకాలతో లబ్ధి

- వైఎస్ఆర్ చేయూతతో మహిళల ఆర్థిక పరిపుష్టి - నవరత్నాలతో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

- 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు

కడప క్రైం, జనవరి 26, ప్రభాతవార్త:

జిల్లా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని రాష్ట్ర సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని ఆ దిశగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌తో పాటు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. మార్చ్‌ఫాస్ట్‌ను తిలకించారు. అనంతరం ఆయన జిల్లా సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రగతిని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అందులో భాగంగా కడప జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తున్నారన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తోందని 2022-23 ఖరీఫ్ సీజన్‌లో 1,72,511 ఎకరాల సాధారణ విస్తీర్ణం గాను 2,33,537 ఎకరాల్లో రబీ సీజన్‌లో 3,72,656 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను 2,47,373 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా, సున్నా వడ్డీ పథకం ఖరీఫ్, రబీ సీజన్‌కు సంబంధించి 67265 మంది రైతులకు 16.04 కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. 2022-23 తుఫాన్ పెట్టుబడి సాయంగా రూ.1,92,096 కోట్లు 2 విడతలుగా రైతులకు అందించామన్నారు. 164725 మంది రైతులతో ఈకేవైసీ చేయించి రాష్ట్రంలో ప్రథమ స్థానం నిలిచామన్నారు. జిల్లాలో 11 ప్రాజెక్టుల్లో గరిష్ట స్థాయి 77.283 టీఎంసీలకు గాను ప్రస్తుతం 50.961 టీఎంసీల నీటిని నిల్వ చేశామని ఇందులో 13236 కోట్లతో 11 నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులు శరవేగంగాసాగుతున్నాయన్నారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కింద 90553 మంది రైతులకు రూ.286 కోట్లు వారి ఖాతాలో జమ చేశామన్నారు. జిల్లాలో 432 గ్రామీణ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతన్నలు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మిల్లర్ల ప్రమేయం లేకుండా ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఉద్యానవనశాఖలకు సంబంధించి జిల్లాలో 52282 హెక్టార్లలో సుమారు 25 రకాల ఉద్యాన పంటలు పండించి 13.99లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించామన్నారు. సూక్ష్మ సాగునీటి పథకం కింద ఈ ఏడాది 8వేల హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం లక్ష్యం కాగా 20839 హెక్టార్ల సేద్యం పరికరాల కోసం రైతు భరోసా కేంద్రాల రైతు పేర్లు నమోదు చేయడం జరిగింది. జగన్న జీవ కాంతి ద్వారా గొర్రెల, మేకల యూనిట్లకు గాను 85.25లక్షలతో 1125 మందికి లబ్ధి చేకూర్చామన్నారు. జగనన్న పాలవెల్లు పథకం ద్వారా 76.99,174 లీటర్ల పాలను సేకరించి ఇప్పటి వరకు 3.89 కోట్లను రైతులకు చెల్లించామన్నారు. వైఎస్ఆర్ పశునష్ట పరిహారం కింద 820 పశువుల ప్రాణ నష్టానికి రూ.5.91 కోట్లను, 810 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీన వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పెన్షన్ చెల్లిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ చేయూతతో మహిళల ఆర్థిక పరిపుష్టిని పెంపొందించేందుకు ఈ పథకం ద్వారా మహిళలకు 45 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు జీవనోపాధి కార్యక్రమం ద్వారా 3 విడతల్లో 92,291 మంది మహిళలకు రూ.470 కోట్లు ఆర్థిక సాయం అందించామన్నారు. 0 వడ్డీ పథకం ద్వారా మహిళలకు రూ.161.73 కోట్లు అందించామన్నారు. దీంతో పాటు జగనన్న మార్ట్, వైఎస్ఆర్ మార్ట్, ఫ్యామిలీ కాన్సెప్ట్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, డా.ఆరోగ్య ఆసరా వంటి పథకాలతో పాటు విద్యా రంగంలో విప్లవాత్మతక మార్పులు తెచ్చామన్నారు. జగనన్న అమ్మఒడి పథకం కింద 3వ విడతలో 2022 ఆర్థిక సంవత్సరానికి 1.87లక్షలు మంది తల్లులకు 282 కోట్లు రూపాయలు ఖాతాలో జమ చేశామన్నారు. డిజిటల్ విద్య కింద 8వ తరగతి చదువుతున్న 17133 మంది విద్యార్థులకు 2015 మంది ఉపాధ్యాయులకు బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1.81లక్షల విద్యార్థులకు విద్యా కానుక ద్వారా రూ.32కోట్ల వ్యయంతో ఒక్కొక్కరికి 3జతలు యూనిఫాం, ఒక జత షూస్, 2 జతల సాక్సులు, పాఠ్య, నోటు పుస్తకాలు, డిక్షనరీ, వీటితో పాటు జగనన్న గోరుముద్ద, నాడు-నేడు, నవరత్నాల ద్వారా పేదలందరికీ ఇళ్లు, జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ వంటి వాటితో జిల్లా ప్రజలకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. గ్రామ వార్డు, వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు, సేవలను సకాలంలో తీసుకెళ్లేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ వార్డు సచివాలయాలు అమలు చేస్తున్నారన్నారు. జిల్లాలో 467 సచివాలయాలు, 218 వార్డు సచివాలయాల ద్వారా 544 సేవలు అందిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం, అమృత్‌సరోవర్ పథకం, పండ్ల తోటల పెంపకం పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కులో 540 ఎకరాల్లో వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చర్‌ను రూ.740 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే రూ.276 కోట్లతో ఈ హబ్‌కు నీటి సరఫరా, ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పశుపోషణ, సఖి, దిశ సెంటర్, వంటి వాటితో పాటు పౌరసరఫరా సేవల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో జేసీ సాయికాంత్‌వర్మ, కడప నగరపాలక కమిషనర్ ప్రవీణ్‌చంద్, ఆర్డీవో ధర్మచంద్రారెడ్డిలతో పాటు ఏఎస్పీలు తుషార్ డూడి, ప్రేర్ణకుమార్, కృష్ణారావు, జిల్లాలోని ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర భారతావనికి సమోన్నత కీర్తి పెంపొందాలి

-రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలి

-74వ గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి26 ప్రభాతవార్త

గణతంత్ర భారతావనికి సమున్నత కీర్తి పెంపొందాలని రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలని 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పిలుపునిచ్చారు. గురువారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దేశ సమగ్రత సౌభ్రాతుత్వాన్ని చాటే విధంగా ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో అమరవీరులను త్యాగధనులను స్మరించుకోవాలని కలెక్టర్ కోరారు. ఆ మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత దేశాన్ని అగ్రగామి రాజ్యంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. జల్లా ప్రగతి పథంలో నడిపించడానికి తాను నూతన కలెక్టర్ కావడం అధికారులందరూ సహకరించడం దాంతో అభివృద్ధి పలాలు అర్హులైన అన్ని వర్గాలకు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వర్షాలు పుష్కలంగా పడటంతో జిల్లాలోని శ్రీనివాసపురం, వెలిగల్లు, బాహుదా, పెద్దేరు, ఝరికోన, సామర్థ్యంమేరకు నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. హంద్రీనివా ప్రదాన కాల్వపై శ్రీనివాసపురం అడవిపల్లి రిజర్వాయర్ నిర్మించడమైనదన్నారు. జిఎస్ఎస్ఎస్ నుంచి హెచ్ఎన్ఎస్ఎస్, రామాపురం, గాలివీడు, ఝరికోన, కలిబండ మరియు బెస్తపల్లి లిఫ్ట్ స్కీమ్‌లకు 5429 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు మంజూరు కావడం జరిగిందన్నారు. అలాగే భారీ వర్షాలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు 787 కోట్లు, పించా ప్రాజెక్టుకు 84 కోట్ల రూపాయలు, ముదివేడు రిజర్వాయర్‌కు 759 కోట్ల రూపాయలు ప్రాజెక్టుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరయినట్లు కలెక్టర్ తెలిపారు. వీటికి త్వరలో టెండర్‌లను కూడా పిలవనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని రైతులకు రైతు భరోసా కింద 2022-23 సంవత్సరానికి ఒక లక్ష 98వేల 957 మంది రైతులు ఖాతాలకు 150 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ పథకంలో 1లక్ష 98వేల 513 మంది రైతు ఖాతాలకు 76 కోట్ల రూపాయలు జమచేయడం జరిగింది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద 63వేల మంది రైతులకు 62 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందుల నాణ్యత పరిక్షల కొరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1 చొప్పున డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో ఉద్యానశాఖ రైతులకు 27 కోట్ల రూపాయల మేరకు చేయూతనివ్వడం జరిగిందన్నారు. అలాగే 6433 మంది రైతులకు బిందు తుంపర సేద్యం పరికారాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 8413 మంది మల్బరీ రైతులకు 3లక్షల మల్బరీ నర్సరి మొక్కలను పెంచి రైతులకు సరఫరాచేసినట్లు తెలిపారు. జిల్లాలోని 5562 పశువులకు వైద్య సేవలు అందించడం 2లక్షల పశువులకు లంఫీ చర్మ వ్యాధీ టీకాలు వెయ్యడం జరిగిందన్నారు. జిల్లాలో 2లక్షల 13వేల మంది పింఛన్‌దారులకు 60 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలలో 15వేల చొప్పున 4లక్షల 40వేల మంది లబ్దిదారులకు 650 కోట్ల రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నారన్నారు. నవరత్నాలలో భాగంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి 1388 కోట్ల రూపాయల అంచనాతో 525 జగనన్న కాలనీలలో అన్ని మౌళిక వసతులుతో 77161 గృహనిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 116 గ్రామ సచివాలయ భవనాలు, 204 రైతు భరోసా కేంద్రాలు, 181 వైఎస్సార్ హెల్త్ క్లీనిక్స్, 150 డిఎంసియు ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్కటి 80లక్షల అంఛనా వ్యయంతో మొత్తం 320 లక్షలతో ఎస్ఎన్ కాలనీ, కె.రామాపురం, వాల్మికి వీధి, కొత్తపల్లిలో చేపట్టిన నాలుగు అర్బన్ ప్రైమరీ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. 98కోట్ల రూపాయల అంఛనాతో రాయచోటి పట్టణంలో పాత నీటి సరఫరా పైప్‌లైన్‌ల పునరుద్ధరణ, మరియు కొత్త నీటి సరఫరా పైపు లైన్‌లు చేపట్టినట్లు తెలిపారు. 236 కోట్ల రూపాయలతో చేపట్టిన భూగర్భ కాలువల పనులు చేపట్టినట్లు తెలిపారు. 6కోట్ల 60లక్షల అంచనాలతో ఎన్‌హెచ్ 40 రోడ్డుపై కడప రింగ్‌రోడ్డు సర్కిల్ నుంచి చిత్తూరు రింగ్‌రోడ్డు వరకు చేపట్టిన సెంట్రల్ మీడియిన్ ఏర్పాట్లు మరియు తిరుపతినాయుడు కాలనీ, ఎస్ఎన్ కాలనీలలో పారు ్గల ఏర్పాట్లు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 50 కోట్ల తో అబ్బవరం గ్రామం నందు 25 ఎకరాలలో మల్టిపర్పస్ క్రీడా స్టేడియం నిర్మాణం 8కోట్ల 50 లక్షల రూపాయలతో రాజంపేట, కదిరి, తుముకూరు నాలుగు వరసుల రోడ్డు నిర్మాణం అలాగే 13.18 ఎకరాలలో 9కోట్ల 20 లక్షల రూపాయలతో శిల్పారామం, 9కోట్ల 45 లక్షల రూపాయలతో వీరబద్రస్వామి గదుల నిర్మాణం, 6కోట్ల 20 లక్షల రపాయలతో హౌసింగ్ కాలనీలో బిటి రోడ్లు, 6కోట్ల 20 లక్షల రూపాయలతో ఎంఐజి లేఔట్‌ల అభివృద్ధి 7కోట్ల రూపాయలతో అటవీ సమీప గ్రామాల అభివృద్ధి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిధున్‌రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో అభివృద్ధి నిలిపేందుకు తామ సాయ శక్తులా కృషి చేస్తానన్నారు. రాయచోటి శాసన సభ్యుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం కావడం ప్రజల పూర్వ జన్మ శుక్రుతమన్నారు. డిప్యూటి చైర్‌పర్సన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటిఅమర్‌నాథరెడ్డి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తదితరులు ప్రసంగించారు. అనంతరం ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ ఎస్పీ, జేసి, డిఆర్‌వో ఆర్డివోలు, అధికారులు సందర్శించారు. సమావేశం అనంతరం పలు శాఖల ఏర్పాటు చేసిన విన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అలాగే ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. కురు వృద్దులను దుశ్శాలవతో సన్మానించారు.

కన్న కూతురినే కడతేర్చిన కసాయి తల్లి

పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం ఎం.కొత్తపేట గ్రామంలో గురువారం తెల్లవారుజామున శీలంశెట్టి శివలక్ష్మి (11)ని కన్నతల్లే హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు సుబ్బరాయుడు, అనురాధలకు 2006లో వివాహం జరిగింది. వీరికి ఒక బాబు శివశంకర్, ఒక పాప శివలక్ష్మీలు సంతానం. శివశంకర్ కడప నందు పవన్ స్కూల్లో చదువుకుంటున్నాడు. శివలక్ష్మి గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. సుమారు ఆరు సంవత్సరాల నుంచి భార్యాభర్తలు తరచూ గొడవలు పడుతున్నారు. తల్లి అనురాధ గత కొన్ని సంవత్సరాలూ మానసిక రుగ్మతతో బాధపడుతోంది. 3 సంవత్సరాల నుంచి అనురాధ తన భర్తతో గొడవ పడి తన పుట్టినిల్లు అయిన ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో తన తల్లిదండ్రుల దగ్గర ఉంటోంది. సుబ్బరాయుడు తన పిల్లల్ని ఇద్దరినీ పోషించుకుంటూ కొత్తపేట గ్రామంలోనే ఉండేవాడు. 2 నెలల కిందట అనురాధ తన తల్లిదండ్రుల ద్వారా పంచాయతీ చేసుకొని తన భర్త పిల్లల వద్దకు వచ్చింది. గత 2 నెలల నుంచి కూడా తల్లి అనురాధ తరచుగా తన భర్తతో మరియు కూతురితో ప్రతి విషయానికి గొడవ పడుతూ ఉండేది. ఈ నేపథ్యంలో కూతురు తన తల్లిని నీవు లేనప్పుడు మేము సంతోషంగా ఉన్నాము నువ్వు వచ్చి మమ్మల్ని ఎందుకు వేధిస్తున్నావు అని బుధవారం అడిగింది. సుబ్బరాయుడు తన కూతురిని అలా అనద్దని మందలించి సర్దిచెప్పాడు. ఈ విషయం మనసులో పెట్టుకున్న అనురాధ గురువారం తెల్లవారుజామున 4 గంటలకు సుబ్బరాయుడు పని మీద ఇంటి నుంచి ఇడుపులపాయకు వెళ్లగా 5 గంటల సమయంలో అనురాధ ఇంట్లో ఉన్న మచ్చు కత్తిని తీసుకొని తన కూతురిని విచక్షణారహితంగా తలపైన చేతులపైన నరికి హత్య చేసిందన్నారు. భర్త సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్‌ఛార్జి కడప రూరల్ సీఐ సత్యబాబు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన విషయం తెలిసిన వెంటనే సీఐ సత్యబాబు, ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి, క్లూస్ టీం మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి సందర్శించి విచారణ చేశారు.

తాటిమాకులపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం : ఎం.పి. అవినాష్ రెడ్డి

వేంపల్లె, జనవరి 26, ప్రభాతవార్త :

వేంపల్లెలోని తాటిమాకులపల్లెలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు చెప్పిన సమస్యలపై వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయని చెప్పారు. వేంపల్లె మండలంలోని అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని వేంపల్లె జర్నలిస్టులు కోరారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా తమకు న్యాయం చేయలేదని ఎంపీకి వారు విన్నవించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించి అర్హత కలిగిన పులివెందుల, వేంపల్లె జర్నలిస్టులకు ఆయా మండలాల తహసీల్దార్లతో మాట్లాడి త్వరిత గతిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. అందుకు కృషిచేసిన జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డికి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిన్నదస్తగిరిరెడ్డి, ఖదీర్, కృష్ణమోహన్‌రెడ్డి, రమేష్, రామకృష్ణ, బ్రహ్మానందకుమార్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు IIలో

దేశ ఔన్నత్యాన్ని పెంపొందించడమే గణతంత్ర దినోత్సవం

సబ్‌కలెక్టర్ ఫార్మన్ అహ్మద్‌ఖాన్

రాజంపేట అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

దేశ ఔన్నత్యాన్ని పెంపొందించేందుకు యువత ముందకు సాగాలని రాజంపేట సబ్‌కలెక్టర్ ఫార్మన్ అహ్మద్‌ఖాన్ కోరారు. గురువారం స్థానిక కార్యాలయ ఆవరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముప్వన్నెల జెండా సబ్‌కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీసులు, ఎన్‌సిసి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రదర్శనలు తారాస్థాయిలో అలంరించాయి. ప్రాజంపేటలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు ఈ వేడుకల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శనల రూపంలో ప్రదర్శించారు. దేశభక్తి, నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు, సైనిక కవాతులు, దృశ్యరూపక ప్రదర్శనలు చూపరులను ఎంతో ఆకర్షింపజేశాయి. రాజంపేట శివ డాన్స్ అకాడమి విద్యార్థులు ప్రదర్శించిన కరోనా వ్యాధి ప్రబలుతున్న లాక్‌డౌన్ రోజుల్లో వైద్యుల సేవలు కరోనాతో బాధలు పడినతీరు తెన్నులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి అబ్బురపరిచారు. కార్గిల్, కాశ్మీర్‌పై పాకిస్తాన్ ఉగ్రవాదులని తిప్పికొట్టిన కొందరు వీరజవాన్ల మృతితో వీరజవాన్ల కుటుంబీకుల దృశ్యరూపక ప్రదర్శనలు అధికారులను సైతం ఆలోచింపజేశాయి. సరస్వతి విద్యామందిరం, శ్రీచక్ర పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఇతర విద్యార్థిని విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడేట్లు జాతీయ పతాకావిష్కరణ అనంతరం పతాక వందనం చేస్తూ రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్వాన్‌ఖాన్ ప్రతి వందనం స్వీకరిస్తూ కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, మన్నూరు, రాజంపేట పోలీసులు, కళాశాల ఎన్‌సిసి ఉన్నతాధికారులు విజయభాస్కర్, చక్రధర్, షామీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిని రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తాం : ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి.జనవరి26 ప్రభాతవార్త

రాయచోటి రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేసి తీరుతామని ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని ఈద్గాలో 18 లక్షలుతో నిర్మాణాలు పూర్తయిన ప్రహారీ గోడ ప్రారంభంలో ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి లు అన్నారు. గురవారం రాయచోటి పట్టణంలోని ఈద్గాలో రూ.18లక్షలుతో నిర్మాణాలు పూర్తియిన ప్రహారీగోడ ప్రారంభంలో ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి శాసనమండలి డిప్యూటి చైర్‌పర్సన్ జకియాఖానం లు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన నేతలకు హజ్రత్ జమాలుల్లా బాషా ఈద్గా కమిటి, నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి మిదున్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచనలు, సలహాలమేరకు రాయచోటి నియోజకవర్గంలో ఆలయాలు, మసీదులు, ఈదా ్గలు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నా రు. ఈ ఏడాది మసీదు, ఈద్గాలో 18 అభివృద్ధికి పనులకు రూ.80 లక్షల ఎంపి ల్యాడ్స్‌ను అందివ్వడం జరిగిందన్నారు. రహదారులు నిర్మాణాలలో వేగం పెంచుతున్నట్లు తెలిపారు. రాయచోటి ఈద్గాలో హుజుఖాన నిర్మాణానికి రూ.10లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఎంపి మిధున్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఈర్ష్యా ద్వేశాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నియోజకవర్గంలో అన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రాయచోటి ఈద్గాలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈద్గా అభివృద్ధి పనులలో బేపారి మహమ్మద్ ఖాన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. డిప్యూటి చైర్‌పర్సన్ జకియాఖానం మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందనా ్నరు. పట్టణ మైనార్టీ సోదరులు ఎంపి, ఎమ్మెల్యే, డిప్యూటి చైర ్పర్సన్‌లను ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

కడప ఏడురోడ్లు, జనవరి 26, ప్రభాతవార్త:

కడపలోని ఉస్మాన్ స్కూలు మదరసాలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూలు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ యువ నేత అప్సర్ ఖాన్ పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతి నెలా రాజ్యాంగంపై అవగాహన తరగతులు నిర్వహించాలని యాజమాన్యానికి కోరారు.

కడప ఏడురోడ్లు, జనవరి 26, ప్రభాతవార్త:

పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండా ను ఆవిష్కరించారు. అనంతరం తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కరాటే వాటిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కుంటున్నామని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల ప్రజలందరికీ ఆయన గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నాగప్రసన్నలక్ష్మి, ఎంఈవో కార్యాలయంలో చక్రేనాయక్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజ శేఖర్, స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ వరప్రసాద్, ఎస్సై వినోద్‌కుమార్, మనీషా స్కూలులో చైతన్యరెడ్డి, విశ్వభారతి పాఠశాలలో రామచంద్ర, రఘునాథరాజు, బాలసుబ్రమణ్యం, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, రమేష్, వార్డు మెంబర్ సైమన్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు జాకీర్, నాగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కిశోర్‌కుమార్‌కు ప్రశంసాపత్రం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా పని చేస్తున్న కిశోర్ కుమార్‌కు గణతంత్ర దినం సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీసు పెరేడ్‌లో ఉత్తమ ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మంచినీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా పని చేసినందుకు కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కిశోర్‌కుమార్ కలెక్టర్ గిరీష పీఎస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వెన్నెల పాఠశాలలో గణతంత్ర వేడుకలు

కమలాపురం, జనవరి 26, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలోని వెన్నెల ఇ.ఎం. స్కూలులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు హెచ్ఎం మాధవి నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, సరోజనీ నాయుడు, పోలీసు లాంటి వివిధ వేషధారణలో పిల్లలు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టుటౌన్ సీఐ ఇబ్రహీంకు ప్రశంసా పత్రం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ ఇబ్రహీం భారత 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధుల్లో విశేష ప్రతిభ చూపి సేవలు అందించినందుకు గాను కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్‌లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కడప పోలీసు పరేడ్ మైదానంలో గురువారం జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈయనకు ప్రశంశా పత్రాన్ని అందజేశారు.

ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కడప క్రైం, జనవరి 26, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన జెండా వందనం చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు వెంకట కుమార్, రాజు, ప్రభాకర్, ఆర్ఐ వీరేష్, ఎస్సైలు, స్పెషల్ బ్రాంచి క్యాంప్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దిశా డీఎస్పీ వాసుదేవన్‌కు పురస్కారం

కడప క్రైం, జనవరి 26, ప్రభాతవార్త:

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా వైఎస్ఆర్ కడపలో దిశా డీఎస్పీ విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ వాసుదేవన్ ఉత్తమ సేవలు అందించినం దుకు గాను పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని డీఎస్పీ అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని దిశా డీఎస్పీ వాసుదేవన్ తెలిపారు.

సరస్వతి శిశుమందిర్‌లో అక్షరాభ్యాసం

పీలేరు, జనవరి 26ప్రభాతవార్తః

వాసవిక్లబ్ గ్రేటర్ వాసవి కపుల్స్‌క్లబ్ జనవరి 26వ తేదీన వసంతపంచమి సందర్భంగా పీలేరులో గల సరస్వతి శిశు మందిర్‌లో చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం హోమం, సరస్వతిపూజ నిర్వహించి పిల్లలకు విద్యాసామగ్రిని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వైస్ గవర్నర్ సోమిశెట్టి సురేష్‌బాబు, ఇంటర్నేషనల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ పామిడి నాగరాజు, జోన్‌చైర్మన్ పామిడి జయచంద్ర, నరసింహులు, వాసవిక్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు, సెక్రటరీ శివఫణేష్, కోశాధికారి గోవర్ధన్‌ప్రసాద్, కపుల్స్‌క్లబ్ ప్రెసిడెంట్ ఆమూరి మహిధర్, సెక్రటరీ వెంకట సురేష్, కోశాధికారి ఆమూరి శంకరనాథ్ సభ్యులు మురళి, కూనా రాజేంద్రప్రసాద్, రవి సభ్యులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలో రన్నర్స్‌గా కెఓఆర్ఎం విద్యార్థులు

కడప జనవరి 26, ప్రభాతవార్త

కడప లో నిన్న జరిగిన ఏ పి సి ఎం కప్ వారు నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీలో కడప నగరం లోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలు(రన్నర్స్ అప్) గా నిలిచారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ సర్టిఫికేట్ ప్రదానం చేశారు. విజేతలను మరియు పి డి గంగ రాజు లను కళాశాల చైర్మన్ వెంకట శివా రెడ్డి మరియు సెక్రెటరీ లిఖిత రెడ్డి లు అభినందించారు.

తంబళ్లపల్లెలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

తంబళ్లపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో గురువారం దేశ 74వ గణతంత్ర వేడుకలను ప్రతి ఒక్కరూ గనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టులో ఇన్‌ఛార్జి జడ్జీ ఆసిఫా సుల్తానా, స్టేషన్‌లో ఎస్సై రామకృష్ణారెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో కళావతి, ఎంపీడీవో కార్యాలయంలో ఆనంద్‌కుమార్, ఎమ్మార్సీలో ఎంఈవో త్యాగరాజు, సీహెచ్ ఎస్సీలలో మెడికల్ ఆఫీసర్ పావని, ఐటీఐలో శ్రీనివాసరెడ్డి, ఐకేపీలో ఏపీఎం గంగాధర్, హైస్కూల్లో హెడ్మాస్టర్ ఆంజనే యులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వెంకట రామయ్యకు అవార్డు

తంబళ్లపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

ఒకరితో పని లేదు సమయానికి వచ్చే మా రోగులు ఉన్నారా ఆప్యాయంగా పిలిచి మరీ వైద్యం చేసి పంపి అందరి మన్నన పొందిన తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేసే డా.వెంకట రామయ్య అందరికీ ఆదర్శ ప్రాయుడు. చిన్న వయసులోనే డాక్టర్ వృత్తిలో రాణించి అటు సహాచర వైద్యులకు, సిబ్బం దికి, రోగులకు ఇబ్బందులు లేకుండా అత్యవసర వేళలో సైతం తన పని తాను చేసుకుపోతున్నాడు. నేడు ఆయనకు కలెక్టర్ గిరీష ఉత్తమ డాక్టర్‌గా అవార్డుతో పాటు ప్రశంసాపత్రం ఇవ్వడంపై స్థానిక వైద్యులు వెంకట రామయ్యపై ప్రశంసల వర్షం కురిపించారు.

సూర్యప్రభ వాహనంపై వెంకటేశ్వర స్వామి

తంబళ్లపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని కోసువారి పల్లెలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి సూర్యప్రభ వాహనంపై కోసువారిపల్లె మాడవీధుల్లో ఊరేగారు. ఉదయం డిప్యూటీ ఈవో వరలక్ష్మీ ఆలయ సూపరింటెండెంట్ మునిచంగల్ రాయులు ఆధ్వర్యంలో స్వామి వారికి టీటీడీ ప్రధాన అర్చకుడు విశ్వనాథ్ బట్టర్ సారథ్యంలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి వందలాది మంది భక్తులు హాజరై స్వామి వారిని సందర్శించుకొని పూజలు అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పీలేరు సీఐకిఉత్తమ ప్రశంసాపత్రం

పీలేరు, జనవరి 26 ప్రభాతవార్తః

విధి నిర్వహణలో నిక్కచ్చిగా పని చేయడమే కాకుండా దోషులను శిక్షించడంలో ఒత్తిడులకు తలొగ్గకుండా నిర్దోషులకు శిక్ష పడకుండా పీలేరులో విధి నిర్వహణలో ఉన్న పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్‌రెడ్డికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా కలెక్టర్ గిరీషా, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ చేతులు మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకోవడం హర్షించదగ్గ విషయం అని పలువురు కొనియాడారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్తమ పురస్కారం అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని తనవంతు విధిని నిర్వహిస్తామన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కేవి.పల్లె, జనవరి 26 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె ప్రాథమిక పాఠశాలలో 74 వ గణతంత్ర దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పిల్లలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. మన దేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందజేశారని వారి స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు విధుల పట్ల అంకితభావం కలిగి సేవాభావంతో పని చేయా లన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మీ పిల్లలు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ శ్రావణి జాతీయ జెండాను ఎగురవేశారు. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వీరులను స్మరిస్త గణతంత్ర దినోత్సవ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పీలేరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పీలేరు, జనవరి 26 ప్రభాతవార ః

స్తానిక అంబేద్కర్ సర్కిల్ లో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ కన్వీనర్ పోతయ్య కార్యదర్శి చంద్రయ్య, పూలే అంబేద్కర్ రాజ్యాదికార సమితి ఏ.పి. స్టేట్ కోఆర్డినేటర్ ఎ.బలరామ్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ధరణీ కుమార్ మాట్లాడారు. కార్య క్రమంలో విశ్రాంత తహశీల్దారు బలరాం. ఎం. రెడ్డెప్ప, యర్రయ్య, రమణ, వెంకటయ్య, ఏవి. రమణ పాల్గొన్నారు.

పీలేరు, జనవరి 26 ప్రభాతవార

స్తానిక ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత శాఖల మండల స్థాయి ఉన్న తాధి కారులు ఆయా శాఖల కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి వేడుకలు నిర్వహించారు. స్వాతంత్రదినోత్సవాన్ని గురించి తెలిపారు, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి విద్యార్థులకు స్వాతంత్ర్యదినోత్సవాన్ని గురించి వివరించారు.

జాతీయ సదస్సు ప్రారంభం

పీలేరు, జనవరి 26 ప్రభాతవార్తః

సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు పత్రికలు మరియు జర్నలిజం పాత్ర అనే అంశంపై ఐసీఎస్ఎస్ఆర్ న్యూఢిల్లీ వారి సౌజన్యంతో రెండు రోజుల జాతీయ సదస్సు శుక్ర, శనివారాలలో ప్రారంభమవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. ఈసదస్సుకు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు కళాశాలల నుంచి ఆచార్యులు, అధ్యాపకులు పాల్గొని పత్ర సమర్పణ చేయనున్నట్లు ఈసందర్భంగా ఆయన తెలిపారు.

ప్రతిభకు పురస్కారాలు

పీలేరు, జనవరి 26 ప్రభాతవార్తః

ఉత్తమసేవలకు గుర్తింపుగా మండలంలోని పలుశాఖల అధికారులకు ఉత్తమ పురస్కారాలు వరించాయి గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలోల్ల కలెక్టర్ గిరీషా, ఎస్పీ హర్షవర్ధన్ చేతులు మీదుగా పలు వురికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో ఎంపీడీఓ, సీఐ మోహన్‌రెడ్డి, టీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ బాబు, ఏపీఎం రమేష్‌బాబు,,సహాయ గణాంకాధికారి రామమోహన్, హేమ చంద్రారెడ్డి, వైద్య ఆరోగ్య తలపుల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ కుసుమ కుమారి, ఐకేపీ సీసీ బాబుతదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీలో గణతంత్రదినోత్సవ వేడుకలు

కేవి.పల్లె, జనవరి 26 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్యామల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. మనదేశానికి అంబేద్కర్ అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందజేశారని వారి స్ఫూర్తితో ప్రి ఒక్కరు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలన్నారు. సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో వైద్యులు రేష్మా, భాగ్యలక్ష్మీ, రమాదేవి. కష్ణయ్య, కష్ణమ్మ, పురుషోత్తం పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకు ప్రశంసాపత్రం

కేవి.పల్లె, జనవరి 26 ప్రభాతవార్తః

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా రాయచోటి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పీఎస్.గిరీషా, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చేతులు మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రశంసాపత్రం ద్వారా విధులపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

జిల్లా ఉత్తమ అధికారిగా ఎస్ఎస్ఏపీవో

కడప ఎడ్యుకేషన్, జనవరి 26, ప్రభాతవార్త:

జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారిగా పని చేస్తున్న డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి 74వ గణతంత్రం రోజున జిల్లా కలెక్టర్ విజయరామరాజు నుంచి అవార్డు అందుకున్నారు. నాడు-నేడు పనుల్లో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం, జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక తదితర విద్యా పథకాలలో మంచి ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డును దక్కించుకున్నారు. ఈయన 3వ సారి జిల్లా ఉత్తమ అధికారి అవవార్డును దక్కించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎస్పీ అన్బురాజన్ ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మతో పాటు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బ్రహ్మంగారి మఠం, జనవరి 26 ప్రభాతవార్త :

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వాడవాడన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహిం చడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంగ మునిరెడ్డి సమక్షంలో మండల అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారా యణ రెడ్డి ముువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయంలో పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ నరసింహమూర్తి జెండాను ఎగుర వేశారు. వరుణ్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ వెంకట రమణారెడ్డి, బ్రైట్ మైండ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆది, శ్రీ వెంకటేశ్వర జూనియర్ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ ఎస్.కె.వలి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్ల పాటి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. స్వాతంత్ర్య యోధుల వేషధారణలతో విద్యార్థులు అలరించడం స్వాతంత్ర్య యోధులపై వ్యాసరచన ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి : ఎమ్మెల్యే

బద్వేలు, జనవరి 26 ప్రభాతవార్త :

రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా ఎన్‌సిసి విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆము మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమే గణతంత్ర దినోత్సవం అన్నారు. విద్యార్థులు మంచి శక్తివంతమైన పౌరులుగా ఎదిగి మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పేర్కొన్నారు. కళాశాల ఏవో రాచపూడి సాయి కృష్ణ విద్యార్థులకు ఎన్‌సిసితో కూడి పటిష్టమైన విద్యను అందిస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం ప్రశంసనీయం అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో ఎన్‌సిసి విద్యార్థులు 50 మందికి పైగా రక్తదానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజ గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సీమాంక్ ఆసుపత్రి వైద్యులు రామ లక్ష్మి, తెలుగు అధ్యాపకులు చలపతి, సుధాకర్‌రెడ్డి, వీరేంద్రరెడ్డి, స్వరూప్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

బద్వేలు, జనవరి 26 ప్రభాతవార్త :

గణతంత్ర దినోత్సవ వేడుకలను రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆర్డీవో ఆకుల వెంకటరమణ ముువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగుర వేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ నేడు రాజ్యాంగాన్ని దేశానికి అందించిన రోజును గణతంత్ర దినోత్సవ వేడుకలుగా జరుపుకోవడం జరుగుతుందని, ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశా రన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన సీఐ వెంకటేశ్వర్లు :

స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వర్లు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం గణతంత్ర వేడుకల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు కత్తి వెంకట రమణ, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, సచివాలయ పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

స్టేట్‌బ్యాంకు వద్ద జెండా వందనం

రైల్వేకోడూరు రూరల్, జనవరి 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని బజార్ బ్రాంచ్, మెయిన్ బ్రాంచ్ వద్ద మేనేజర్ సంపత్‌కుమార్, చిన్నశంకర్‌ల ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులకు నేతిమిఠాయిలతో పాటు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గౌరి, సందీప్, కర్ణ, సురేష్ పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

బద్వేలు, జనవరి 26 ప్రభాతవార్త :

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల తహసీల్దారు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దారు జాన్‌పాల్ ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహనీయుల కృషి ఎనలేనిదని, నేడు రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందడమే గాక ఆ బాధ్యతలు చేపడుతూ ఎంతో మంది పదవులలో ప్రజాసేవ చేస్తున్నారన్నారు. వారి త్యాగాలు మరువలేనివని, భావితరాలకు వారి స్ఫూర్తిని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు శివ కుమార్, ఆర్ఐ నాగేశ్వరి, విఆర్వోలు నాగేంద్ర, జగదీశ్వర్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం పంపిణీ

పుల్లంపేట, జనవరి 26 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి బాబుల్‌రెడ్డి చేతులమీదుగా వైద్య సేవలు అందించి ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అవార్డు గ్రహితల్లో మండలస్థాయిలోను, జిల్లా స్థాయిలోను ఈ అవార్డులను అందుకొన్న పలువురిని డాక్టర్ శేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని వేడుకగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్యాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

పుల్లంపేట, జనవరి 26 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం వత్తలూరు జిల్లా పరిషత్ ఉన

ఘనంగా 74వ గణంత్ర వేడుకలు

పెద్దమండ్యం జనవరి 26 ప్రభాతవార్త

74వ గణతంత్ర వేడుకలను గురువారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆదర్శపాఠశాలలు, కస్తూరి బా, హస్పిటల్స్, ప్రైవేటు పాఠశాలలు, సచివాలయాల్లో, ట్రాన్సకోలో, పశువైద్యశా, పిహెచ్‌సీలో డాక్టర్‌లు డిగ్రీకళాశాలో, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్, తాసీల్దార్ నిర్మలమ్మ, ఎంఎడివో కార్యాలయంలో ఎంపిపి పూర్ణచంద్రిక రమేష్, ఎంపిడివోశ్రీధర్, జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకాలను, వారి పోరాటలను నెమరు వేసుకున్నారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు.

ఉత్తమసేవలకు అధికారులకు అవార్డులు

పెద్దమండ్యం జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని వివిధ కార్యాలయాల్లో ఉత్తమసేవలు అందించినందుకు పలువురు అధికారులు తాశీల్దార్ నిర్మలమ్మకు, ఆర్ఐ మహేష్, ముసలికుంట విఆర్వో ప్రతిమ, సిద్దవరం విఆర్వో రామక్రిష్ణా, మొలకలచెర్వు సిఐ సాధిక్ అలీ, పెద్దమండ్యం ఎస్ఐ వెంకటేష్, హెడ్‌కాసిస్టేబుల్ రమేష్, ఎపివో మురళి, అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ ఉత్తమాసేవా ఆవార్డులను తీసుకోవడం సంతోషంగా ఉందని మండలస్థాయి అధికారుల, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతి నిధులు, ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్, జడ్పీటీసి పీరమ్మ, సర్పంచులు బాషా, కంటి విశ్వనాధ, ఎంపిటీసీలు జయరాం, చంద్రా, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, కోసూరి రామక్రిష్ణా హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే, అధికారులచే జెండా ఎగురవేత

మదనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త :

74వ గణతంత్ర దినోత్సవాన్ని మదనపల్లెలో గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా మున్సిపల్ కార్యాలయం, బిటి కళాశాల, ఈద్గామైదానం, ఎంపిడిఓ కార్యాలయం, జిల్లా ప్రభుత్వాసుపత్రిలో మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్తులకు ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు జింకా వెంకటాచలపతి. జడ్పిటిసి ఉదయ్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షులు దండు క్రిష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ శరత్‌రెడ్డి, ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు. 14వ వార్డులోని 74వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ ఎస్ఎ.కరీముల్లా గ్రామ సచివాలయం ముందు జెండాను ఎగురవేశారు. మున్సిపల్ పాఠశాలలో కౌన్సిలర్ షబానా, సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ జెండా విస్కరించారు. డిఎస్‌పి కేశప్ప, సిఐలు మురళీ క్రిష్ణ, శ్రీనివాసులు, ఎస్ఐలు వారి వారి స్టేషన్లలో జెండా ఎగురవేశారు. ఆర్టీసి బస్టాండులో డిఎంలు వెంకటరమణారెడ్డి, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికా రులు జెండా ఎగురవేశారు. వెలుగు పాఠశాలలో కార్యదర్శి ఉదయ మోహన్‌రెడ్డి, విజయభారతి స్కూల్‌లో సేతులు, కురవంక పంచాయతీలో సర్పంచ్ చలపతి, సర్పంచ్ బండి శశికళ వైసిపి నాయకులు బండి మనోహర్, సర్పం చ్‌లు ఆనంద పార్థసారధి, పి.మహేష్‌బాబు, జి.సరస్వతమ్మ, ముదివేటి ఆనందరెడ్డి, సిద్దల దీప, దండు కరుణాకర్‌రెడ్డి స్థానిక సచివాలయాల్లో, కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పట్టణ అధ్యక్షులు రెడ్డి బాషా, పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

జిఓ నెంబర్ 1 రద్దుచేయాలని సిపిఐ నిరసన

మదనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త :

ప్రజల స్వేచ్ఛను కాలరాసే జీఓ నెంబర్ 1ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ గురువారం నిరసన తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షిం చాలని నినాదాలు చేశారు. రాజ్యాంగ హక్కులు ఉల్లంగిస్తున్నారని, నిర్బంద పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపడం హక్కుని దాన్ని కాలరాయడానికి జిఓనెంబర్ 1ను ముఖ్యమంత్రి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. జీఓనెంబర్ 1ను రద్దు చేయకుంటే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, దేవ, తిరుమల, గోపాల్, ఓబులేసు, వెంకటరెడ్డి, మౌళాలి పాల్గొన్నారు.

వ్యభిచారం కేసులో ఇంటి యజమాని అరెస్టు

మదనపల్లెక్రైం, జనవరి 26 ప్రభాతవార్త:

వ్యబిచారం కేసులో ఇంటి యాజమానిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. మదనపల్లె పట్టణ శివారుల్లోని చంద్రాకాలనీలో ఇటీవల ఓ ఇంటిలో వ్యభిచారం జరుగుతుండగా పోలీసులు దాడులు నిర్వహించి నిర్వాహకురాలు అమ్మాజాన్‌తో సహా మరో ఇద్దరు విటులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే ఇంటి యజమాని నక్కలదిన్నె తాండాకు చెందిన నాయక్‌పై కూడా కేసు నమోదు చేవారు. పరారీలో ఉన్న యజమానిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ చెప్పారు.

ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జనవరి 26 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో ఆత్మహత్యకు యత్నించిన నిమ్మనపల్లె మండలం బుచ్చిరెడ్డి గారిపల్లెకు చెందిన యశ్వంత్‌కుమార్(22) కుటుంబసభ్యులతో గొడవపడి గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మదనపల్లె పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన సలీమా(22) కుటుంబకలహాలతో మన స్థాపం చెంది బాడీ స్ప్రే తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు బాధితులను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

మదనపల్లెక్రైం, జనవరి 26 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె పట్టణంలోని సైదాపేటకు చెందిన సద్దాం(60) గురువారం సొంతపనులపై బి.కొత్తకోటకు వెళ్ళాడు. అక్కడ బిసికాలనీ సమీపంలోని నడిచి వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలు

నిమ్మనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త:

రిపబ్లిక్‌డే సందర్భంగా నిమ్మనపల్లె మండలంలో ముగ్గురు మండల స్థాయి అధికారులకు ప్రసంశాపత్రాలు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో కలెక్టర్ పిఎస్.గిరీషా చేతుల మీదుగా గురువారం తహశీల్దార్ సిఆర్.మంజుల, ఎంపిడిఓ లీలా మాదవి, వైదాధికారి జులేఖా బేగం అందుకున్నారు. వీరితో పాటు మండలంలో మరో పదిమంది అధికా రులు ప్రసంశాపత్రాలను అందుకున్నారు. మండల స్థాయిలో ముగ్గురు మహిళా అధికారులు ప్రసంశాపత్రాలను అందుకోవడంతో పలువురు మండలవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బి.కొత్తకోట జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వం ప్రవేట్ కార్యాలయాల్లో పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకరయ్య పోలీస్ స్టేషన్ లో యస్ ఐ రామ్మోహన్,పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జండాను ఎగుర వేశారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిపి లక్ష్మీ నరసమ్మ,జడ్పిటిసి రామచంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం

రామసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త :

మండలంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపు కొన్నారు. కార్యక్రమానికి టిడిపి మండల నాయకులు విజయ కుమార్ గౌడ్, శ్రీనివాసగౌడ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకొన్నారు. మట్లా వారిపల్లెలో ప్రధాన ఉపాధ్యాయులు నందకుమార్, దొరబాబుల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, వైఎస్ఆర్ మండల నాయకులు ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారడెఇ్ల, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్ గౌడు, సర్పంచ్ పాల్గొన్నారు.

శివశివాణి స్కూల్‌లో గణతంత్ర వేడుకలు

కడప కార్పొరేషన్ జనవరి 26. ప్రభాతవార్త

స్థానిక ఎర్రముక్కపల్లిలోని శివశివాణి హైస్కూలులో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రమణి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషి ఫలమే మనకు స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని చెప్పారు. భిన్న మతాలు, భాష, సాంప్రదాయాలకు నిలయంగా మారిన భారతదేశ ప్రతిష్ట పెంపొం దించేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య అమరవీరులను స్మరించుకుంటూ వారి లక్ష్యాలను సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యతలని పేర్కొన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరబల్లి నాగేంద్రా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయలేదని ఆందోళన

రామసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త :

రామసముద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన గణ తంత్ర దినోత్సవంలో అంబేద్కర్ చిత్రపటం లేకపోవడంతో దళిత సంఘాలు ఆందోళన చేశారు. మా నాయకుని చిత్రపటాన్ని ఏర్పాటు చేసిన తరువాతే గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవాలని బీష్మించి కూర్చున్నారు. అంబేద్కర్‌ను అవమానించిన వారిపైన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉన్నతాధికారులైన కలెక్టర్ దృష్టికి తీసుకెలుతామని డిమాండ్ చేశారు. తహశీ ల్దార్ విశ్వేశ్వరశాస్త్రి ఆలస్యంగా రావడంతో సిబ్బంది గాంధీ చిత్రపటాన్ని పెట్టి జెండాను ఎగుర వేశారు. ఈ విషయం తెలుసుకొన్న దళితసంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటం లేదని ఆందోళనకు దిగారు. అదే సమయంలో అక్కడికి చేరుకొన్న తహశీల్దార్ వారితో మాట్లాడి వెంటనే అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జెండను ఎగురవేయడంతో సమస్య సద్దుమణిగింది. కార్యక్రమంలో మాల మహా నాడు అధ్యక్షుడు అంబురీష్, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, కొమ్ము నారాయణస్వామి, గుంతలపేట గంగాధర్, సోము, ఇంటర్‌నెట్ గంగాధర్, చంద్ర, దళిత నాయకులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో గణతంత్ర దినోత్సవం

నిమ్మనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో రిపబ్లిక్‌డే సందర్భంగా గురువారం జెండా రెపరెపలాడించారు. తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, రాచవేటివారి పల్లె ప్రాథమిక పాఠశాలతో పాటు ప్రతి పాఠశాల సచివాలయాల్లో జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్ కన్వీనర్ రమణారెడ్డి, రాచవేటివారిపల్లె పాఠశాలలో వాల్మీకి మండల అధ్యక్షులు భాస్కర్ జెండాలను ఎగురవేశారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు, పెన్సుల్స్ పంపిణీ జరిగాయి.

ఆంజినేయస్వామి గుడి ప్రారంభోత్సవం

నిమ్మనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త :

మండలంలోని దళితవాడలో నూతన గా ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు గురువారం జరిగాయి. ప్రారం భోత్సవంలో వైకాపా కన్వీనర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

గుర్రంకొండలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

గుర్రంకొండ, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవే టు పాఠశాలలు, కార్యాలయాలలో బుధ వారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుర్రంకొండ సచివాలయంలో ఎంపిటిసి ఖధీర్, ఉప సర్పంచ్ సుమలత అధ్వర్యంలో, ఎంపి డిఓ కార్యాలయంలో ఎంపిపి సోమేపల్లి సీతమ్మ అధ్వర్యంలో, మర్రిమాకులపల్లి పాఠశాలలో సర్పంచ్ మస్తాన్‌రెడ్డి అధ్వర్యంలో, అమిలేపల్లి సచివాయంలో మండల కోఆప్షన్ సభ్యులు అప్పల్ల అధ్వర్యంలో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దిలీప్‌కుమార్ అధ్వర్యంలో, సింగిల్ వెండ్ కార్యాలయంలో సింగిల్ వెండ్ అధ్యక్షులు వెంకటశివారెడ్డి అధ్వర్యంలో, ఎబిసి స్మార్ట్ స్కూల్‌లో కరస్పాండెంట్ శేషాద్రినాయుడు అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికా రులు స్వాతంత్ర్య సమరయోదుల పోరాట పటిమను కొనియాడారు. కార్యక్రమం లో మాజీ ఎంపిపి నక్కా చంద్రశేకర్, మండల ఆర్‌బికె డైరెక్టర్ మురాషావలి, నాయకులు నూర్, చంద్రారెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, రెడ్డికిష్ణనాయక్, రవి, రమన, నాగరాజ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువతే కీలకం

కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి

కురబలకోట, జనవరి 26 ప్రభాతవార్త :

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని మిట్స్ కళాశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్‌చౌదరి అన్నారు. గురువారం మిట్స్ కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశంకోసం పాటు పడాలన్నారు. విద్యార్థులు డెవలప్‌మెంటు టెక్నాలజీ అయిన డేటాసైన్స్ హర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి రంగాల్లో మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిపై దృష్టిసారించాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఇంజనీరింగ్ నేర్చుకొన్న వారి కోసం టెక్నాలజీ పరంగా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉండాయని ప్రతి విద్యార్థి విదేశీ భాష నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్.ద్వారకనాథ్, అడ్వయిజర్స్ క్రిష్ణారావు, సతీష్‌హెడ్డే, ప్రిన్సిపాల్ యువరాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎన్‌సిసి విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశాంసాపత్రాలు అందజేశారు.

ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు ఆర్టీవో కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో తన సిబ్బందితో జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం ఆమె గణతంత్ర దినోత్సవ విశేషాలు వివరించారు.

హామీలు విస్మరించిన మోదీ ప్రభుత్వం

కడప వైద్యవిభాగం, జనవరి 26, ప్రభాతవార్త:

ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విస్మరించిందని అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దస్తగిరిరెడ్డి, ఈశ్వరయ్య, గోపాలకృష్ణయ్య, సుబ్బారెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిందని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శంకర్‌రెడ్డి, సిద్దయ్య, పాపిరెడ్డి, మనోహర్‌రెడ్డి, జయన్న, బాబు, శివారెడ్డి, పుల్లయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం కావాలని పూజలు

కురబలకోట, జనవరి 26 ప్రభాతవార్త:

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టే యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని గురువారం అంగళ్ళుకు సమీపాన ఉన్న మల్లయ్య కొండలోని అఖండ మల్లేశ్వరస్వామి ఆలయంలో రాజంపేట పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 400కొబ్బరి కాయలను కొట్టి మొక్కలు తీర్చుకొన్నారు. కార్యక్రమంలో మట్లివారిపల్లె మాజీ సర్పంచ్ బాలక్రిష్ణ, వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, అయూబ్, మేజారి సదాశివ, విశ్వనాథ్, ఉత్తరాధి శ్రీనివాసులు, బొగ్గుభాస్కర్, అంజి, రామచంద్ర, గోపాల్, మహమ్మద్ ముస్తపా, ఆలంవల్లీ, రెడ్డప్పనాయుడు, ఎంవి. నాయుడు పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు

ప్రొద్దుటూరు జనవరి 26, ప్రభాతవార్త

ప్రభుత్వ పాలకుల వల్ల రాజ్యాంగానికి బంధం వాటిల్లుతున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం భావ ప్రకటన స్వేచ్ఛ కోసం ప్రజాస్వాంకవాదులందరూ ముందుకు రావలసిన అవసరం ఉందని ప్రొద్దుటూరు ఐక్య కార్రాచరణ వేదిక పేర్కొంది గురువారం 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాం గాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో మైదుకూరు రోడ్డులోని అంబే ద్కర్ విగ్రహం వరకు ఐక్య కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అనుగు ణంగా ప్రభుత్వ పాలకులు ఆచరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల భిన్నాభిప్రాయాన్ని చర్చలతో ఎదురుకోకుండా అనాగరికంగా గుంపు దాడులు చేయడం మేధో వికాసం లేని వ్యక్తులు చేసే పనే నని తెలిపారు ప్రజల సంక్షేమం అభివృద్ధిని చర్చనీయాంశం చేసి ప్రజల మనసులు గెలుచుకోవాలి తప్ప సునీతమైన విషయాల్లో విభేదాలు సృష్టించి సమాజంలో అశాంతిని రేపి లబ్ధి పొందాలనుకునే పార్టీలది అధమ స్థాయి రాజకీయమని పేర్కొన్నారు సామాజిక విషయ లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తపరిచే హేతువాదులు అంబేద్కర్ వాదులు ప్రజా స్వామిక వాదులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేసేందుకు ముందు కు రావాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఐక్యకార్యచరణ వేదిక నాయకులు శ్రీనివాసరెడ్డి వరలక్ష్మి పద్మ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరుకే తలమానికం 100 అడుగుల జాతీయ జెండా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జనవరి 26,ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో శివాలయం కూడలిలో ఆవిష్కరించిన 100 అడుగుల జాతీయ జెండా ప్రొద్దు టూరుకే తలమానికంగా నిలుస్తూ మనందరిలో జాతీయ స్ఫూర్తిని నింపుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం 74 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శివాలయం కూడలిలో వేలాదిగా పాల్గొన్న విద్యార్థుల నడుమ దేశభక్తి గీతాన్ని ఆలపిస్తూ 100 అడుగుల శాశ్వత మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిది జాతి ఒకటేనని అది భరత జాతి అని పేర్కొన్నారు కుల మత జాతి వివక్షలను విడనాడి దేశాభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్‌చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కమిషనర్ వెంకట రమణయ్య ఎంపిపి శేఖర్ యాదవ్ పలు శాఖల చైర్మన్లు డైరెక్టర్ వార్డు కౌన్సిలర్లు వైసిపి నాయకులు విద్యార్థులు నియోజక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

ప్రొద్దుటూరు జనవరి 26,ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరులోని విజయకుమార్ సర్కిల్ నందు ప్రొద్దుటూరు బ్లడ్ డొనేట్ గ్రూప్ ఫౌండేషన్ వారు అన్నదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ మున్నా, ఉపాధ్యక్షులు లేపాక్షి వీరవర్ధన్, ట్రెజరీ డేవిడ్, సెక్రటరీ బాబు సానే, సహాయ కార్యదర్శులు చౌడయ్య. శివ. సురేష్. వంశి. మల్లీ. సాయి పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 26, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీరాములపేటలోవున్న ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద ప్రొద్దుటూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న టూ టౌన్ సీఐ ఇబ్రహీం వన్టౌన్ సిఐ రాజారెడ్డ ట్రాఫిక్ సీఐ యుగంధర్ లను పుష్పగుచ్చాలతో పాత్రికేయులు సత్కరించారు. అనంతరం జెండా ఆవిష్కరించి వారితో పాటు పాల్గొన్న పోలీసులు, ప్రొద్దుటూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు జెండా వందనం చేశారు. అనంతరం ప్రతి ఒక్కరూ రిపబ్లిక్ డే విశిష్టతను గుర్తు చేసుకున్నారు. నెహ్రూ రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి కార్యాలయంలో, ఇస్లాం పురంలోని టిడిపి రాష్ట్ర కార్యదర్శిముక్తియార్ నివాసంలో జెండా ఆవిష్కరించారు.

రక్తదానం చేసిన ఎస్ఐ రామ్మోహన్

బి.కొత్తకోట జనవరి 26, ప్రభాతవార్త

74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని బి.కొత్తకోట జ్యోతి బస్టాండ్ నందు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 32 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్. ఐ రామ్మోహన్ మరియు పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రామ్మోహన్ మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు మరువలేనివని,కరోనా విపత్కర పరిస్థితుల్లో కరోనా మృతుల అంత్యక్రియలు, ఫుడ్ బ్యాంక్ సేవలు,క్యాన్సర్ బాధితుల కోసం హెయిర్ డొనేషన్,రక్తదాన శిబిరాలు సేవలను కొనియాడారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రక్త అవసరాలు దృష్టిలో ఉంచుకొని గూగుల్ ప్లే స్టోర్ లో హెల్పింగ్ మైండ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకుని రక్తదాతలుగా పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఆరిఫ్,పవన్,గోవర్ధన్,హరి,ఫైరోజ్,మనోహర్,మహేష్ పాల్గొన్నారు.

కెఓఆర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కడప జనవరి 26, ప్రభాతవార్త

కడప నగరం లోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ రోజు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా జాతీయ పతాక వందనం చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఏపిసిఎంకవ్ వారు నిర్వహించిన హ్యాండ్‌బాల్‌లో వి

నేడే అమ్మవారి గ్రామోత్సవం

మైదుకూరు, జనవరి 26 ప్రభాతవార్త :

మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు 108 కలశములతో విశేష నదుల ఆవాహనం, కళశ పరమహంస పరివ్రాజక ఆచార్య హంపి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి అమృత హస్తములతో మహా కుంభాభిషేకము, మహా పూర్ణాహుతి కార్యక్రమము జరుగునని అనంతరము అన్న ప్రసాదము కలదని ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివప్రసాద్ గుప్త తెలిపారు. అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో వందన నాట్య అకాడమీ తాడిపత్రి వారిచే కోలాటం, కూచిపూడి నృత్య ప్రదర్శన. నటరాజ చెక్కభజన బృందం వారిచే చెక్కభజన. పేరాల బాలాజీ వారిచే మిరిమిట్లు గొలిపే బాణసంచా గుంతకల్లు నటరాజ బ్యాండ్ సెట్. శివ ఈవెంట్స్ మరియు డెకరేషన్ వారిచే లైటింగ్ మరియు కార్తికేయ స్వామి ఏలూరు వారిచే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు కలవని ఆర్యవైశ్య సభ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త :

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో ఉండే సరస్వతీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ కాకా సుబ్రమణ్యం యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సరస్వతీ దేవి పుట్టిన రోజు అయిన వసంత పంచమి సందర్భంగా చిట్టి చిన్నారులకు వేద పండితులచే శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేయడం జరిగింది. చిన్నారులకు సరస్వతీ దేవి అనుగ్రహంతో సద్బుద్ధి, మంచి జ్ఞానం, మేధస్సు, సదాలోచన, అసాధారణమైన ప్రతిభ, దారణ శక్తి, ప్రజ్ఞ మొదలైనవి లభిస్తాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సలహాదారులు రామమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు హజరత్, కరీం బాష, మల్లిఖార్జున, గౌరీ శంకర్, రంగాచార్యులు, హరికిరణ్, రంగనాయకులు, శ్రీనివాసులు, కరిష్మా, సునీత, మౌనిక, వసంత, యశోదాదేవి, భవ్యశ్రీ, లత, సుమ తదితరులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో వసంత పంచమి వేడుకలు :

పట్టణంలోని మైదుకూరు రోడ్‌లో ఉండే భాష్యం పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ కుంచాల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వసంత పంచమిని పుర స్కరించుకొని చిన్నారులకు అక్షరభ్యాసం చేపట్టారు. తదనంతరం కరస్పాండెంట్ కుంచాల వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినందుకు గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం డా॥ బి.ఆర్.అంబేద్కర్, డా॥ రాజేంద్ర ప్రసాద్ రచించారని, మన భారత రాజ్యాంగం రచించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, దీనిని లఖిత పూర్వకంగా రచించారని మన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పిల్లలకు వివరించడం జరిగిందని, అనంతరం ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య, ప్రధానోపాధ్యాయు లు ఆసీఫ్ బాష, ఉపాధ్యాయులు బీరం సుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి, రంగయ్య, ప్రసన్న కుమార్, నారాయణ, రమేష్, లక్ష్మీదేవి, గౌరీ, నారాయణమ్మ, సుధా, కస్తూరి, భవాణి, వెంకటసుబ్బమ్మ, రాణి, చంద్రకళ, ప్రసన్న, మాధవి, శ్వేత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కరస్పాండెంట్ కుంచాల వెంకట సుబ్బారెడ్డి. జాతీయ జెండాను ఎగురవేస్తున్న సరస్వతీ పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం.

విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉత్తమ ఫలితాలు

బద్వేలు అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ తలారి రత్నం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా ఆవిష్కరించి, అనంతరం విద్యార్థులకు పలు రకాలుగా ఎమ్మెల్యే డా॥ సుధ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం సత్కరించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, ఆవోపా కమిటీ సభ్యులు సి.వి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, అకాడమీక్ డైరెక్టర్ శ్రీనాథ్, వాణీ రత్నంతో పాటు పలువురు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఓబులవారిపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

భారతదేశం బ్రిటీష్ పాలకుల నుంచి విముక్తి చెంది భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికి అందించి అమలులోకి రాజ్యాంగం వచ్చిన రోజు సందర్భంగా గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటామని ఎంపీపీ చీర్ల నాగమ్మ అన్నారు. గురువారం స్థానిక ఎండీవో కార్యాలయం ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అన్ని పాఠశాలల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ఏపీఎండీసీ కార్యాలయం, మోడల్ స్కూళ్లలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎండీవో విజయారావు మాట్లాడుతూ ఎంతో మంద త్యాగధనులు స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత అనేక దేశాలు అధ్యయనం చేసి ముసాయిదా కిమిటీ తీర్మానం ద్వారా భారత రాజ్యాంగం రచించిన పితామహుడు డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చిన రోజని ఆయన అడుగు జాడల్లో యువత నడుచుకొని దేశంలో మంచి భవిష్యత్తు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, తహసీల్దార్ పీర్ మున్నీ, ఈవోపీఆర్డీ కృష్ణమూర్తి, అన్ని శాఖల అధికారులు, ఏపీఎండీసీ సీపీవో వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

-ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్.జనవరి26 ప్రభాతవార్త

రహదారలు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. గురువారం రూపాయలు 16 కోట్ల నిధులతో పట్టణంలోని ఠాణా నుంచి సుందుపల్లి మార్గంలోని ఆంజనేయ సా స్వామి ఆలయం వరకు ఉన్న రహదారిని 4వరుసల రహదారి విస్తరణ చేయుపనులు ప్రారంభంలో ఎంపి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాలుగు వరుసల రహదారి నిరా ర్మాణంతో రాయచోటి పట్టణానికి మరింత గుర్తింపు, శోభ కలుగుతుందన్నారు.

ఉత్తమ సమాజ సేవకుడిగా రామకృష్ణారెడ్డి

కాశినాయన, జనవరి 26 ప్రభాతవార్త :

సేవే పరమాధిగా సమాజ సేవలో తరిస్తున్నటువంటి యువ సేవకుడు, వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి ఉత్తమ సమాజ సేవకుడిగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, ఎస్పీ కె.కె.ఎన్.అన్బురాజన్, నెహ్రూ యువ కేంద్రం యువ అధికారి మణికంఠ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. గత 12 సంవత్సరాలుగా మానవ సేవే మాధవ సేవగా నిర్విరామంగా అభాగ్యులకు, పేదవారికి రామకృష్ణా రెడ్డి చేస్తున్న సేవలకు గుర్తింపు లభించడంతో స్థానికులు వారికి అభినందనలు తెలుపుతున్నారు. రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ తాను చేసిన సేవలకు ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

కడప ఎడ్యుకేషన్, జనవరి 26, ప్రభాతవార్త:

నగరంలోని పవన్ ఇ.ఎం స్కూలులో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ జోగిరామిరెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు జెండాను ఎగుర వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోగిరామి రెడ్డి మాట్లాడుతూ ఏదైనా ఒక చిన్న సంస్థ కానీ, ఒక దేశం కానీ తూచా తప్పకుండా పాటిస్తూ ఉంటేనే ఎక్కువ కాలం మనుగడ కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంగ్రహనాత్మక మూల్యాంకనం మరియు ఇతర పోటీలలో ఉత్తమ ప్రదర్శనను ఇచ్చిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు.

పోలీసులకు ప్రశంసా పత్రాల పంట

ఓబులవారిపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి హెడ్ కానిస్టేబుల్ వల్లీ, కానిస్టేబుల్ ఉపేంద్రలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ గిరీష, ఎస్పీ విష్ణువర్ధన్‌రాజులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలోని ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో ముగ్గురికి ప్రశంసా పత్రాలు రావడం ప్రశంసనీయమని అలాగే ప్రశంసా పత్రాల పంట పోలీసులకు రావడం ఎంతో అభినందనీయమని స్థానిక పోలీసులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మరిన్ని గౌరవాలు దక్కడం ఎంతో శుభపరిణామమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

భాష్యం పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

కడప ఎడ్యుకేషన్, జనవరి 26, ప్రభాతవార్త:

స్థానిక ఐటీఐ సర్కిల్‌లో ఉన్న భాష్యం విద్యా సంస్థలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీహరి డిగ్రీ కళాశాల స్థాపకులు సుబ్బారెడ్డి, జోనల్ ఇన్‌ఛార్జి రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు జెండా వందనం చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిపబ్లిక్‌డే యొక్క విశిష్టతను వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితాలను మరియు అంబేద్కర్ రాజ్యాంగ రచన గురించి విద్యార్థులకు వివరించారు. దేశంలో చాలా మంది పోరాట యోధుల ఫలితంగా మనం ఈ రోజు మనకు నచ్చిన జీవితాన్ని గడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశిష్ట సేవలను గుర్తించి అధికారులకు అవార్డులు

రామాపురం.జనవరి26 ప్రభాతవార్త

రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో బుదవారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలను అందించినందుకు గుర్తుగా రామాపురం ఈవోపీ ఆర్డి ఉషారాణి కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు. జిల్లా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ శాఖ ఆద్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులు మీదుగా రామాపురంకు చెందిన నరేంద్రకుమార్ రామాపురం స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఎం.రమేష్ ఆయన సేవలను గుర్తించి కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందజేశారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ఉత్తమ సేవా పురస్కారం

రాయచోటి అర్బన్.జనవరి26 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రమయిన రాయచోటి పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ వేడుకలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీకర్ అందుకున్నారు. 74వ రిపబ్లిక్ డే సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పోలీస్ గ్రౌండ్‌లో ప్రదర్శించిన కవాతు పలువురుని ఆకర్షించింది.

ఘనంగా గణతంత్ర వేడుకలు

చిన్నమండెం.జనవరి26 ప్రభాతవార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ క్రిష్ణానాయక్ జాతీయ జెండాను ఎగురవేసి రిపబ్లిక్ డే గురించి ఆయన వివరించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో, చిన్నమండెం పోలీస్ స్టేషన్‌లో అన్ని విద్యా వైద్య కార్యాలయాలలో పెద్ద ఎత్తున రిపబ్లిక్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ రిపబ్లిక్ డే కార్ యక్రమంలో ఎంపిడివో సంధ్య ఎస్ఐ రమేష్‌బాబు, ఎంఈవో క్రిష్ణానాయక్, అన్ని శాఖల అధికారులు తమ తమ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి రిపబ్లిక్ డే ఘనంగా జరుపుకున్నారు.

సంబేపల్లిలో.....

మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేం ద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ మహేశ్వరి భాయి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహులు ఎంపిపి ఆవుల శ్రీనాగ లక్ష్మీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్, ప్రభుత్వ ఆసుపత్రిలో డా.సూర్యనారాయణ రెడ్డి, డా.భగవత్‌గీత, జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలల్లో, దిలీప్‌కుమార్ ఆద్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు.

ఉత్తమ అవార్డు అందుకున్న వెనుకబడిన తరగతుల వసతి గృహ అధికారి

వీరబల్లి.జనవరి26 ప్రభాతవార్త

రాయచోటి ప్రాంతంలో బిసి వసతి గృహం అధికారి, వెనుకబడిన తరగతుల వసతి గృహాల అధికారుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఆర్ మనోహర్‌రెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గురువారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల ఏబిసి సురేష్‌కు కూడా ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సందప్ప,

ఘనంగా గణతంత్ర వేడుకలు

పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త:

గణతంత్ర వేడుకల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా పెండ్లిమర్రి ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎస్సై తన విధుల్లో భాగంగా ప్రత్యేక కృషి చేసినందుకు గాను ఆయనకు ఈ అవార్డు, ప్రశంసా పత్రం రావడంతో జరిగిందని ఈ సందర్భంగా తోటి పోలీసు సిబ్బంది ఆయన్ను అభినందించారు. అనంతరం ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో నా బాధ్యత మరింత పెరిగిందని విధుల్లో తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి మరింత కృషి

-భూమి పూజలో ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి టౌన్.జనవరి26 ప్రభాతవార్త

భద్రకాళీ సమేత ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీషా పిఎస్‌లు పేర్కొన్నారు. గురువారం రాయచోటిలోని భద్రకాళీ సమేత వీరభద్ర ఆలయం ప్రాంగణంలో భక్తుల వసతి సముదాయ ప్రాంగణానికి జరిగిన భూమి పూజలో వీరు పాల్గొన్నారు. కన్నడ భక్తులు, ఇతర ప్రాంతాల భక్తులు విరాళాలతో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయాన్ని నిర్మింప చేస్తుండటం హర్షణీయమన్నారు. ఆలయ ప్రాశస్త్యాన్ని నలుదిశలా వ్యాపింపచేద్దామన్నారు.

స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు:

భద్రకాళీ సమేత వీరభద్రునికి ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీషా పిఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయ ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికి వారి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింప చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. అన్నదాన కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

త్యాగమూర్తుల ఆశయాలకు అనుగుణంగా పయనిద్దాం

-డా.ఎం.సుధాకర్‌రెడ్డి

రాయచోటి.జనవరి26 ప్రభాతవార్త

ఎందరో స్వత ంత్ర సమరయోధుల త్యాగపలం వారి ఆశయాలకు అనుగుణంగా పయనిద్దామని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం నాడు 74వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి అద్యాపకులుకు, విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం జాతియ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం గావించారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో : స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఆర్ఐపి.మహబూబ్ బాష హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలతో కలసి జెండా వందనం స్వీకరించారు.

గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ రెడ్డెయ్య రాజు కుటుంబానికి ఆర్థిక సాయం

రాయచోటి.జనవరి26 ప్రభాతవార్త

2009 బ్యాచ్‌కు చెందిన రాయచోటి పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ ఎస్.రెడ్డెయ్య రాజు కు 2009 బ్యాచ్‌కు చెందిన ఉమ్మడి జిల్లాల కానిస్టేబుల్స్ అందరూ కలిసి తమ వంతు సాయంగా రెడ్డెయ్య రాజు కుటుంబంకు ఆయన స్వగృహంలో 2లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. వారి కుటుంబానికి మేము న్నామంటూ వారు భరోసానిచ్చారు.

మహిళా పోలీసు మీనాక్షికి ప్రశంసా పత్రం

ముద్దనూరు, జనవరి 26 ప్రభాతవార్త :

విది నిర్వహణలో ఉత్తమ సేవలను అందించినందుకు జిల్లా ఎస్పీ అన్బురాజన్, ముద్దనూరు ఒకటవ సచివాలయ మహిళా పోలీస్ మీనాక్షికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రసంశా పత్రాన్ని అందించారు. జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రసంశా పత్రాన్ని అందుకోవడంపై సంతోషము వ్యక్తం చేశారు.

త్యాగమూర్తుల ఫలితమే గణతంత్ర దినోత్సవం - ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త :

ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక మున్సిపల్ భవనం నందు కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతిపిత మహాత్మా గాంధీ, డా॥ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బిడియల్ – సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం. మారె ్కట్ యార్డులో గణతంత్ర వేడుకలు నిర్వహించిన దృశ్యం.

బద్వేలు అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త :

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బద్వేలు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ సెక్రటరి యం.నాగిరెడ్డి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయ నగర్ సచివాలయంలో 74వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని వార్డు అడ్మిన్ సెక్రటరి మస్తానమ్మ, వెల్ఫేర్ సెక్రటరి రామమోహన్ రెడ్డి, శానిటేషన్ సెక్రటరి మహబూబ్ బాష ఆధ్వర్యంలో వార్డు సచివాలయ కన్వీనర్లు, కో ఆప్షన్ మెంబర్లు, గృహ సారథులు వాలంటర్ల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అలాగే 33, 34 వార్డులైన గాండ్ల వీధి సచివాలయంలో వార్డు కౌన్సిలర్లు మిత్తికాయల సునీత, పూనిపర్తి ఉమా, 34వ వార్డు ఇన్‌ఛార్జ్ పూనిపర్తి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే 17వ వార్డు సచివాలయంలో వార్డు అడ్మిన్ కౌసర్ జహా, ఎడ్యుకేషన్ సెక్రటరి చిరంజీవి, వెల్ఫేర్ సెక్రటరి నరసారెడ్డి, విఆర్వో కేశవ, శానిటేషన్ సెక్రటరి స్వామి పెంచలయ్య, మహిళా పోలీసు మీనా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాలే రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, బుద్దా వెంకటసుబ్బయ్య, వాలంటీర్ల ఓలేటి సురేంద్ర కుమార్, అనిల్ కుమార్, సౌజన్య, శ్రావణి, వరలక్ష్మీ, అనురాధ, ప్రసన్న పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం నాడు యమ్.పి.పి.యస్. కొంగలవీడులో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన పి.సి. చెట్కర్మన్ రమాదేవి పాల్గొన్న హెడ్ టీచరు నాగపార్వతి సహ ఉపాధ్యాయురాలు హరిప్రియ మరియు విద్యార్థులు , గ్రామస్తులు పాల్గొన్నారు.